# ఐదేళ్ల కాలంలో 1550 మందికి 2300 ఎకరాలు సంపూర్ణ భూహక్కు పత్రాల పంపిణీ

- ఇంటింటికి కృష్ణా జలాలు
- 3వేల కుటుంబాలకు రూ.470కోట్ల లబ్ధి చేకూర్చాం
- ఆర్థిక మంత్రి బుగ్గన

2లో



**బేతంచెర్ల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఐదేళ్ల కాలంలో 1550 మంది పేద రైతులకు 2300 ఎకరాల సంపూర్ణ భూహక్కు పత్రాల పంపిణీ, 3వేల కుటుంబాలకు రూ.470కోట్ల లబ్ధి, ఇంటింటికి కృష్ణాజలాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని కొలుములపల్లె రహదారిలో రూ.60లక్షలతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌యార్డును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దు కోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండలంలోని 300 కుటుంబాలకు రూ.470 కోట్ల లబ్ధిని వివిధ సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చడం జరిగిందన్నారు. అలాగే ఇరవై ఏళ్లుగా ప్రభుత్వ భూములను అనుభవిస్తున్న 1523మంది పేద రైతులకు 2292 ఎకరాల భూమికి సంబంధించి సంపూర్ణ భూహక్కు పత్రాలను అందించడం జరిగిందన్నారు. అదే విధంగా అసైన్డ్‌మెంట్ వ్యవసాయ భూములకు సైతం మూడు విడతలుగా సంపూర్ణ భూహక్కు పత్రాలను పంపిణీ చేశామన్నారు. అలాగే ఇంటింటికి పవిత్ర కృష్ణాజలాలను అందించబోతున్నామని ఆయన అన్నారు. కులమతాలకు అతీతంగా పేదల అభివృద్ధి కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో సూర్యాస్తమయం తరువాత కార్యాలయాలు తెరిచేవారని ప్రస్తుతం ప్రతిఒక్కరి పని వారి ఇంటి దగ్గరకే వెళ్లి అధికార యంత్రాంగం ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన మొదలైన నాటి నుండే పేద ప్రజల జీవితాల్లో సూర్యోదయం మొదలైందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షం లేనిపోని హామీలను....

# అన్నం బాగోలేదు.. కలెక్టరమ్మా..!

- మధ్యాహ్న భోజనం ప్లేటుతో కలెక్టర్ ఇంటికి వెళ్లిన చిన్నారులు
- కలెక్టరేట్ ఆనుకుని ఉన్న పాఠశాలలో ఉడకని అన్నం
- జిల్లాలో జగనన్న గోరుముద్ద ఆబాసుపాలు
- కుళ్ళిన గుడ్లు, పురుగులున్న చిక్కీలు సర్వసాధారణం
- కాంట్రాక్టర్‌పై జాలి తలుస్తున్న అధికారులు



ఈ అన్నం ఎలా తినాలని జిల్లా కలెక్టర్‌ను అన్నం ప్లేటు చూపించారు. పరిశీలిస్తే అన్నం సరిగా ఉడక లేదు. కిచిడి కూడా తినలేని విధంగా ఉంది. గత వారం రోజులుగా ఇదే పరిస్థితి అని మొరపెట్టుకున్నారు. ఒకరోజు, రెండు రోజులు కాదు ఇలా వారం రోజులుగా సరైన అన్నం పెట్టకపోవడంతో విసిగిపోయిన పేద విద్యార్థులు కడుపు కాలి ఏకంగా కలెక్టర్ ఇంటికే వెళ్లారు. తమకు పెట్టే అన్నం ఇలా ఉంటుందని ఆమెకు చూపించారు. మంచి అన్నం పెట్టించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే డీఈఓను బంగ్లాకు పిలిపించి విద్యార్థులని చూపించారు. సదర పాఠశాలకు పంపించి విచారణ చేయించారు. అక్కడ అన్నం సరిగా లేదని గుర్తించిన డీఈవో హెడ్మాస్టర్‌తో పాటు ఏజెన్సీ వాళ్లకు నోటీసులు ఇస్తున్నారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆనుకుని ఉన్న ఇందిరాగాంధీ మెమోరియల్ పాఠశాలలో ఇలాంటి పరిస్థితి ఉంది, కావున అక్కడి విద్యార్థులు కలెక్టర్ ఇంటికి వెళ్లగలిగారు. ఆమె స్పందించి పరిస్థితి చక్కదిద్దారు. కానీ జిల్లాలోని మారుమూల పాఠశాలలో ఇంతకన్నా దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి.

కర్నూలు, ప్రభాతవార్త :

2లో

# ఆర్యవైశ్యులు అంటే ఒక కులంగా కాకుండా.. కుటుంబంగా ముందుకు సాగాలి

: రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

ఆర్యవైశ్యులు అంటే ఒక కులంగా కాకుండా కుటుంబంగా భావించి ముందుకు సాగాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పిలుపునిచ్చారు.తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నగరంలో మౌర్య ఇన్ విభు ఆర్య ఫంక్షన్ హాల్‌లో అవో పా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వధూవరుల వివాహ పరిచక వేదిక కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యువ పారిశ్రామిక వేత్త, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జి టీజీ భరత్,పారిశ్రామిక వేత్త శివరాజ్‌తో పాటు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవోపా సంసలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదికను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులకు రాజ్యాంగ పరమైన ఎటువంటి హక్కులు లేవని ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపారం చేయడంతో పాటు వచ్చిన సంపాదనలో వెనకబడిన వర్గాలకు చేయూతనిచ్చే దిశగా ముందుకు వెళ్తున్నారని వివరించారు. గతంలో శ్రీకన్యకా పరమేశ్వరీ దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండేవని పెద్దలు రోశయ్య వంటి వారి సహకారంతో వాటిని ఆర్యవైశ్య సంఘ నిర్వహణలోకి తీసుకువచ్చామన్నారు. 90 శాతం అమ్మవారి శాలల నిర్వహణ చక్కగా జరుగుతుందని 10 శాతం అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయని అలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ విదేశాల్లో ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఆదుకోవడానికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభను ఏర్పాటు చేశామని భవిష్యత్తులో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మంచి స్థానంలో నిలబడుతుందన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడంతో పాటు మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంలో భాగస్వాములు కావాలన్నారు. ఓటువేసే సమయంలో పొరపాటుచేస్తే ఐదు సంవత్సరాలు దాని ఫలితాన్ని అనుభవించాల్సి ఉంటుందన్నారు. అనంతరం టీజీ దంపతులను వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్‌బిఐ పరీక్ష తేది మార్పు

- గ్రూప్-2 పరీక్ష అదేరోజు
- ప్రభాతవార్తకు స్పందన



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువకుల కోసం ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చేపట్టిన పరీక్షలు ఒకేరోజు ఉండడంపై నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఈనెల 16న ప్రభాతవార్తలో వార్త ప్రచురితమయింది. ఏపీపీఎస్‌సి గ్రూప్-2 పరీక్షలతో పాటు స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా ప్రొబెషనరీ ఆఫీసర్ల మెయిన్ పరీక్ష కూడ ఈనెల 25న ఉండడం విశేషం. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభాతవార్తలో కూడ వార్త ప్రచురితం కావడంతో ఏపీపీఎస్‌సి పరీక్ష 25నే నిర్వహిస్తున్నారు. అయితే స్టేట్‌బ్యాంక్ అఫ ఇండియా ప్రొబేషనర్ల ఆఫీసర్ల పరీక్ష మార్చి 3వ తేదికి వాయిదా వేశారు. ఈపరీక్షల మార్పును విద్యార్థులు గమనించాలని అయా శాఖాధిపతులు కోరుతున్నారు.

# సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక నిఘా - డీఎస్పీ



**చాగలమర్రి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక నిఘా ఉంచామని ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు.గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన డీఎస్పీకి ఎంపిపి వీరభద్రుడు,ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్,చక్రంటీడీ ప్రొప్రైటర్, ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారవేత్త మహమ్మద్ షబ్బీర్ తదితరులు పూలమాలలువేసి శాలువలతో సత్కరించారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 34 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఆ గ్రామాల్లో ఎస్ఐ,పోలీసులు ప్రతి రోజు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి సమస్యలను గుర్తిస్తారన్నారు. ఎప్పటికప్పుడు ఎటువంటి అవాంతరాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.ఎన్నికల మోడల్ ఆఫ్ కోడ్ కండక్ట్ పై,గ్రామాల్లో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా సీఐలకు,ఎస్ఐలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.గ్రామాల్లో రౌడీషీటర్లను, అనుమానితులను గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బైండోవర్ కేసులు నమోదైన ఆరు నెలల కాలపరిమితిలో వీరి పై ఎటువంటి ఆరోపణలు వచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ రమణయ్య తదితరులు ఉన్నారు.

# ఇంటర్, పదవతరగతి, డిఎస్సీ, టెట్ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించండి

- మంత్రి బొత్సా జిల్లా కలెక్టర్లకు అదేశాలు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్, పదవతరగతి, డిఎస్సీ, టెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం తాడేపల్లెలోని విద్యాశాఖ కార్యాలయం నుండి పరీక్షలపై కలెక్టర్లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరు సురేష్‌కుమార్, ఇంటర్ కమిషనరు సౌరబ్‌గౌర్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌తో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. కలెక్టరు చాంబర్ నుండి జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు, డిఈఓ సుధాకర్‌రెడ్డి, ఆర్ఐఓ సునీత విడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలకు సుమారు 50 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పరీక్షల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా ప్రశ్నప త్రాలు లీక్ కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు, అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్‌లను పరీక్షలకే ంద్రాల సమీప జిరాక్స్ సెంటర్ల మూసివేతకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌హ్యాండెడ్‌గా.. చిక్కింది..!

- ఏసిబి వలలో మార్కెడ్ యార్డు సూపర్‌వైజర్
- లైసెన్స్ కోసం రూ.15వేలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడింది

" ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా.. అవినీతి శాఖ దాడులు జరుపుతున్నా అవినీతి అధికారులు ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొందరు ఉద్యోగులు తమ చేతివాటాన్ని మార్చుకోలేకపోతున్నారు. అలా వసూళ్లుకు పాల్పడిన ఓ మహిళా ఉద్యోగి ఏసిబి వలలో చిక్కిన సంఘటన ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో చోటు చేసుకుంది."



**ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మార్కెట్ యార్డ సూపర్ వైజర్ ఉమా మహేశ్వరి రూ.15 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. కూరగాయల వ్యాపారి వినయ్ అతని బంధువు లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. లైసెన్స్ మంజూరైనప్పటికి ఇవ్వకుండా సూపర్ వైజర్ మహేశ్వరి వ్యాపారితో బేరసారాలు మొదలు పెట్టినట్లు తెలిపారు. దరఖాస్తు దారుడి నుంచి రూ.40 వేలు డిమాండ్ చేసి చివరికి రూ.15వేలకు బేరం కుదుర్చుకున్నట్లు తెలిపారు. అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేని వ్యాపారి ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏసిబి అధికారులు ఫిర్యాదు దారుడి మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డులో దాడులు చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# కౌలు రైతులకు పెద్ద ఎత్తున.. రుణాలు అందించండి

- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు




**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఇతర ఉపాధి రంగాలపై అధారపడి జీవిస్తు అర్హులైన వారందరికి రుణాలు ఇవ్వడంతో పాటు కౌలు రైతులకు పెద్ద ఎత్తున రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు శ్రీనివాసులు బ్యాంకర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టరు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ నరసింహారావు, రిజర్వుబ్యాంక్ అఫ్ ఇండియా ఎల్డిఓ నాగ ప్రవీణ్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ టివి రమణ, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రవీంద్రకుమార్, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో సిసి కార్డులు మంజూరు చేసిన 22,720 మంది కౌలు రైతులకు విరివిగా రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. కరువు మండలాల ప్రకటించిన పాణ్యం, బనగానపల్లె, గడివేముల, మిడుతూరు, పగిడ్యాల, బేతంచెర్ల మండలాల్లో ఖరీఫ్ తీసుకున్న పంట రుణాలు రీషెడ్యూల్ చేయాలని కలెక్టరు బ్యాంకర్లకు సూచించారు. పారిపరిశ్రమ ఇతర అనిప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించి ఆర్థికప్రగతికి తోడ్పాటు అందించాలని బ్యాంకర్లను, అధికారులను అదేశించారు. ఎంపీ పోచా మాట్లాడుతూ అన్నివనరులున్న నంద్యాల ప్రాంతంలో పాడిపరిశ్రమాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు సబ్సిడి లింక్డ్ రుణాలు అందించేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవతీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పొదుపు లక్ష్మీ మహిళలు తమ భర్తలు తీసుకున్నర పంట రుణాలను లింక్ చేస్తు బ్యాంకర్లు బ్యాంక్ లింకేజి రుణాలు మంజూరు చేయడం లేదంటున్నారని ఈవిషయంపై ప్రత్యేక దృష్టిసారించి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. అంతకు ముందు రవీంద్రకుమార్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో డిసెంబరు 31 నాటికి 93 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. ఈరుణ ప్రణాళికలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ, పారిశ్రామిక, ఇతర ఉపాధి రంగాలకు మంజూరు చేసి రుణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసమావేశంలో అన్ని బ్యాంకుల బ్రాంచి మేనేజర్లు అన్ని సంక్షేమశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించడంలో వైసీపీ వైఫల్యం..!

- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉంది అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి తాగునీటి సమస్యను పరిష్కరించడంలో స్థానిక శాసన సభ్యులు వైఫల్యం చెందారని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అరోపించారు. గురువారం స్థానిక సత్రం వీధిలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాల గురించి వివరిస్తు కరపత్రాలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో రూ.180 కోట్లతో అమృత్ పథకం కింద ఆళ్లగడ్డకు తాగునీటి సమస్య తీర్చేవిధంగా ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ స్కీంను పూర్తిగా నిర్వీర్యం చేసి ఆళ్లగడ్డకు నీటి ఎద్దడి తీర్చలేకపోయారన్నారు. రెండు సంవత్సరాల క్రితం జగన్‌మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయిస్తే ఆ నిధులను కూడ తెచ్చుకోలేని స్థితిలో స్థానిక నాయకులు వైఫల్యం చెందారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే యువతకు పెద్దపీట వేసి ఆళ్లగడ్డకు శాశ్వత మంచినీటి పరిస్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మాజీ జడ్పీటిసి చాంద్‌బాష, శ్రీనివాసలురెడ్డి, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నాయకులు

: పదవులకు రాజీనామా చేసి టిడిపిలో చేరిక...



**ఆత్మకూరు ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ ఆరాచాక పాలన నచ్చక వైసిపి నాయకులు టిడిపిలోకి భారీగా చేరుతున్నట్లు శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరారెడ్డి పేర్కొన్నారు. గురువారం మాజీ ఎంఎల్ఏ బుడ్డా సమక్షంలో మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు సొంపల్లి సుబ్బరావు, మండల ప్రధాన కార్యదర్శి ఆవులపాటి రమేష్, శ్రీపతి రావుపేట 3వవార్డు సభ్యుడు సొంపల్లి వెంకటేశ్వర్లు పదవులకు, వైసిపి పార్టీకి రాజీనామ చేసి టిడిపిలోకి చేరారు. వీరికి టిడిపి పార్టీ కండువా వేసి పార్టీకిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని తెలిపారు. టిడిపి ఆదినేత నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వస్తాయని వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ధర్మకర్తల మండలి విస్తృత సమావేశం..



**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త** శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి విస్తృత సమావేశంను గురువారంనాడు నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానం పరిపాలన భవన సముదాయంలో అజెండాలోని ఆయా అంశాలపైన విస్తృతంగా కొనసాగింది.ఈక్రమంలోనే ఉధయం 11 గంటల సమయానికి పాలక మండలి సమావేశం ప్రారంభమవ్వడంతో తిరిగి మధ్యాహ్నం వరకు వాడివేడిగా అంశాలపైన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలోనే శ్రీశైలం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు సమక్షంలో సభ్యులతో సమావేశం కొనసాగింది.ఈ నేపథ్యంలోనే ధర్మకర్తల మండలి సమావేశ అంజెండాలో 50 అంశాలతో ప్రారంభం కాగా వాటిలో విస్తృత సమావేశంలో 49 అంశాలను మండలి అమోదం తెలపడం జరిగింది.ఈక్రమంలోనే 01 అంశం వాయిదా వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆధ్యక్షులు మాట్లడుతూ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించిన కార్యనిర్వహణాదికారి వారికి,దేవస్థానం సిబ్బందికి దన్యవాదములు తెలిపారు.అందరి సమిష్టికృషితో మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించబడిందన్నారు. సమావేశంలో ముఖ్య నిర్ణయాలు శ్రీశైలంలో స్థానికులు మరియు భక్తుల సౌకర్యర్థం 30 పడకల వైద్యశాల నిరామ్ణానికి ఆమోదం తెలుపుతూ అంచన వ్యయం రూ.19 కోట్లు నిర్ణయించడం జరిగింది. సున్నిపెంటలో నిర్మిస్తున్న సిబ్బంది వసతిగృహాలకు నీటిసరఫరా ఏర్పాట్లుకు అంచన వ్యయం రూ.15 కోట్లు నిర్ణయించడం జరిగింది.మల్లికార్జున సదన్ అతిథి గృహంలో తగు మరమత్తులు మరియు అభివృద్ధి పనులు అంచనా వ్యయం రూ.9.50లక్షలు నిర్ణయించడం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైలదేవస్థానానికి కూడా స్వయంప్రతిపత్తి కల్పించాలని దేవదాయశాఖకు ప్రతిపాధన పంపాలని తీర్మానించడం జరిగింది. తదితర అంశాలపై విస్తృతంగా చర్చజరిగింది. మండలి సభ్యులు శ్రీమతం విరూపాక్షయ్యస్వామి,మేరాజోత్ హనుమంతు నాయక్,కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి,ప్రత్యేక ఆహ్వానీతులు తన్నీరు ధర్మరాజు, మదుసుదన్‌రెడ్డి, రామ్‌మోహన్ నాయుడు, దేవస్థానం ఈఈ రామకృష్ణ, మురళీధం రెడ్డి, సహయ కార్యనిర్వహణాదికారులు ఫణీధర ప్రసాద్,హరిదాసు,అదికారులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల కాలంలో 1550 మందికి 2300 ఎకరాలు సంపూర్ణ భూహక్కు పత్రాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి ) : మీ ముందుకు తెస్తుందని వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఒక బూటకమ న్నారు. నేడు మహాలక్ష్మి పథకం అంటూ అబద్దాలు చెబుతున్న ప్రతిపక్ష పార్టీ నాడు పుట్టిన ఆడపిల్లకు రూ. 25వేలు వేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇస్తామని వంచించారని ఎద్దేవా చేశారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ రుణమాఫీ చేయలేదన్నారు. మనస్సు లో మాట పుస్తకంలో చంద్రబాబు నాయుడు చదువుకునే విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, స్వాతంత్ర సమరయోధులకు, విలేకరులకు రాయితీలు ఇవ్వకూడదని నాడు రాసుకున్నాడని నేడు వాటన్నింటిని తీరుస్తానంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ మీ ముందుకు వస్తున్నారని మరోమారు ఆ మాటలకు మోసపోవద్దని హితవు పలికారు. ఇక డోన్ టీడీపీ ఇన్‌చార్జ్ హోదాలో ధర్మవరం సుబ్బారెడ్డి పేద ప్రజలను వంచన చేసేందుకు సొంత హామీలు ఇస్తున్నారని ఆయన అన్నారు. బేతంచెర్లలో 12వేల మందికి సెంటున్నర ప్లాట్ ఇవ్వాలంటే 300 ఎకరాలు ఎక్కడ ఎలా ఇస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. ఎకరాకు కనీసం రూ. కోటి చొప్పున బేతంచెర్ల పట్టణానికే రూ. 300 కోట్లు ఖర్చు పెడతారా అని ప్రశ్నించారు. ఇటీవల టీడీపీ ఇన్‌చార్జ్ చేసిన ఆరోపణల పై స్పందిస్తూ ఇళ్లు పూర్తికాగానే ఇంట్లో చేరుతామా చేరాక కూడా కొన్ని పూర్తి చేసుకోవాల్సిన పనులు ఉంటాయన్నారు. ఓడిపోతామని ముందే ప్రారంభిం చామంటూ విమర్శించే ప్రతిపక్షాలు ముందు పోటీ చేయడానికి టిక్కెట్ తెచ్చుకోవాలని హితవు పలికారు. నీ సీటు జారిపోతుందేమో కాపాడుకోండి నా గెలుపోటములు ప్రజలు, దేవుడు నిర్ణయిస్తారని ఆయన అన్నారు. తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్యాలయాలు, ఉపాధి శిక్షణ కేంద్రాలు, ప్రభుత్వ భవనాలు, అతిథి గృహాలు, పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదా అని ఆయన అన్నారు. ప్రస్తుతం మండలం లోని గోరుమానుకొండ వద్ద ఉన్న భవనాలు కొత్తగా పెళ్లి అయిన దంపతులు పార్ క్ లకు బదులుగా వాటి వద్దకు వచ్చి ఫోటోలు తీసుకుంటున్నరన్నారు. వీటన్నింటిని చూసి కూడా ప్రతిపక్షాలు అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నిస్తే ప్రజలే బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ఖనిజాలు, సహజ వనరులన్ని కొల్లగొడితే మా ప్రభుత్వంలో డోన్ నియోజకవర్గ అభివృద్ధిని రాష్ట్రానికే తలమానికంగా మార్చి చూపించామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైనా ప్రజలను ఉద్దేశించి మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని అడిగిన ముఖ్యమంత్రి ఎవరైన ఉన్నారా అని ఆయన అన్నారు. అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. ఫ్యాన్ ఇంట్లో ఉండాలి సైకిల్ బయట ఉండాలని టీ గ్లాస్ సింకులో ఉండాలని సీఎం ఇచ్చిన పిలుపును ప్రతిఒక్కరు అనుసరించాలని ఆయన కోరారు. రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్షాల మోసపూరిత మాటలకు మోసపోవద్దని హితవు పలికారు. ముందుగా మంత్రికి నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, మైనార్టీ కార్పొరేషన్ ముర్తుజావలి, ఉర్దూ అకాడమీ సభ్యులు ఖాజా ఉసేన్, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నం బాగోలేదు.. కలెక్టరమ్మా..!

(మొదటి పేజీ తరువాయి ) : హెడ్‌మాస్టర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వాస్తవ లెక్కల ప్రకారం చెప్పాలంటే జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం అబాసుపాలైందని చెప్పవచ్చు. కొన్ని పాఠశాలల్లో ఉడకని అన్నం సర్వసాధారణమైతే... కూరగాయల ధరలు పెరిగిన ప్రతిసారి వెజిటబుల్ కర్రీ కాకుండా వెజిటబుల్ రసం చేస్తారనటం అతిశయోక్తి కాదు. ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చే రేటు మార్కెట్ రేటులో తేడా ఉందంటారు. ఇక కుళ్లిన కోడిగుడ్లు సాధారణమే అనుకుంటే ఆ కోడిగుడ్లు కూడా సరఫరా కానీ పాఠశాలలో చాలానే ఉన్నాయి. ఇక చిక్కిలలో పురుగులు వస్తున్నాయని కలెక్టర్‌ను కలిసిన పాఠశాల విద్యార్థులే బాటంగా చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోనే పురుగుల చెక్కిలు ఉంటే... ఎక్కడో మారుమూల రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న గ్రామాల్లో చిక్కిల పరిస్థితి ఆలోచించవచ్చును. కాంట్రాక్టర్లు నిబంధనల మేరకు మంచి కోడిగుడ్లు సకాలంలో క్వాలిటీతో సరఫరా చేయాలని అడగాల్సిన అధికారులే ఎండాకాలం... ట్రాన్స్‌పోర్టేషన్ దూరం... సమయాభావం... తదితర కారణాలతో కోడిగుడ్లు చెడిపోవడం సహజమేనని వంత పలుకుతున్నారు. ఇక అసలు సరఫరానే లేని విషయంపై... సరఫరా చేయని రోజు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులో కోత విధిస్తున్నామని సమర్థించుకుంటున్నారు. అంతేగాని కచ్చితంగా సరఫరా కావాలి. అందులోనూ క్వాలిటీ కోడిగుడ్లతో విద్యార్థులకు పోషకాహారం అంది పథకం సక్సెస్ కావాలనే భావన కొందరు అధికారులలో కనిపించడం లేదు. కర్నూలు జిల్లాలో కొన్ని పాఠశాలలకు కోడిగుడ్ల సరఫరా అప్పుడప్పుడు బ్రేక్ పడుతూ ఉంటుంది. ఆ విషయం హెడ్మాస్టర్లు ఆన్లైన్లో సైతం నమోదు చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో కోడిగుడ్ల సరఫరా లోపం ఉన్న పాఠశాలలో జాబితా పెద్దగానే ఉంది. పెద్ద హరివనం, పోలకల్లు, కమ్మరచేడు, కృష్ణాపురం, లింగాలదొడ్డి, కెపి.గుడిసెలు, మామిళ్ళకుంట, గుడుంబాయి తండా, ఉప్పలపాడు, రేమటూరు, నాయకుల్లు, పుట్టపాశం, ఎమ్మిగనూరు, ఆలూరు ఇలా చెప్పుకుంటేపోతే ఆన్‌లైన్‌లో చాలానే ఉన్నాయి. కుళ్ళిన గుడ్ల జాబితా కూడా పొడవుగానే ఉంది. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న పాఠశాలల పేర్లు మాత్రమే ఇలా ఉన్నాయి. ఎన్ ఆర్ ఆర్ కాలనీ, పెద్దపాడు, ఎర్రకత్వ, యాపర్లపాడు పాఠశాలలో కుళ్ళిన కోడిగుడ్లు తరచుగా కన్పిస్తుంటాయి.

తాజా సంఘటనలో కలెక్టరుకు ఫిర్యాదు చేసిన పాఠశాల కన్నా అధ్వాన్న పరిస్థితిలో ఉన్న పాఠశాలలు జిల్లాలో చాలానే ఉన్నాయి. అయితే అవన్నీ కూడా రోడ్డు మార్గానికి పక్కన, తాలూకా కేంద్రంలోనూ, మండల కేంద్రంలోనూ ఉండవు. అవన్నీ కూడా మారుమూల ప్రాంతాల్లోని ఉంటున్నాయి. అలాంటి మారుమూల ప్రాంతాల తనిఖీలకు ఏ అధికారి వెళ్లడం లేదనడం అతిశయోక్తి కాదు. ఇక్కడ ఇంకొక విశేషమేమిటంటే మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అన్నంలో క్వాలిటీ ఉండాలనే విషయం కూడా తెలియదు. ఉడికినా.. ఉడకకపోయినా ఏదో ఒకటి తినడమే వారికి తెలుసు. మంచి కోడుగుడ్డు ఇస్తే ఆనందం. మంచి చిక్కిలిస్తే పరమానందం. ఇవ్వకపోతే అడగాలని ధ్యాస లేదు. ఎవరిని అడగాలో వివరణ లేదు. ఇక సింగిల్ టీచర్, డబుల్ టీచర్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఉందని కాగితాల్లో బాగా కనిపిస్తుంది. కానీ వాస్తవంలో చాలా బలహీనంగా ఉంటుందని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. పేద విద్యార్థుల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు విద్యార్థుల కడుపు నింపడం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఇకనైనా పేద విద్యార్థులు కడుపు నింపడంపై దృష్టి పెట్టి... కాంట్రాక్టర్‌తో కట్టువుగా వ్యవహరించి నిబంధన మేరకు జగనన్న గోరుముద్దను అందించాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి.

**వివరణ ...** మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అన్ని పాఠశాలలు నిబంధనల మేరకు విద్యార్థులకు భోజనం అందించాలని డిఈఓ శ్యామూల్ వివరించారు. తాజాగా కలెక్టర్ ఇంటికి వచ్చిన విద్యార్థులకు సంబంధించిన ఇందిరాగాంధీ మెమోరియల్ పాఠశాల హెడ్‌మాస్టర్‌తో పాటు ఏజన్సీకు నోటీసులు ఇచ్చామనా న్నరు.

# సింహగర్జనను విజయవంతం చేయండి


– వికలాంగుల జిల్లా అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు

**ఆలూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఈ నెల 29న కర్నూలులో ఎస్‌టిబిసి గ్రౌండ్ నందు నిర్వహించనున్న వికలాంగుల సింహగర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల జిల్లా అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు అన్నారు. గురువారం ఆలూరులోని ఆర్అండ్‌బి గెస్టహౌస్ నందు సింహగర్జన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ. 6వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, సమైఖ్యాల లీడర్లు, కోఆర్డినేటర్లు శివశంకర్, బాలరాజు, వికలాంగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దండి

**హొళగుంద, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎండి హల్లి గ్రామంలో ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వందవాగిలి గ్రామంలో పర్యటించి గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. ముందుగా నాయకులు శశికళ కృష్ణమోహన్‌కు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో తమ కుటుంబాలు బాగుండాలంటే తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అలాగే గ్రామంలో నీరు, సిసిరోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి–మాదారి కురువ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జప్ప, ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్, తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, హెబ్బటం నందీష్, వీరనాగ, దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# బెలుంగుహాలను సందర్శించిన విదేశీయులు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని ప్రపంచ ప్రఖ్యాత గాంచిన బెలుంగుహాలను గురువారం పలువురు విదేశీయులు సందర్శించారు. పెన్నా సిమెంట్ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్ ఆనంద్ కుమార్, కొండయ్య గౌడ్‌లతో కలిసి ఐదు మంది రష్య దేశస్థులు బెలుంగుహాలను సందర్శిం చారు. భారతదేశ పర్యటనలో భాగంగా ఆసియా ఖండంలోనే అతి పొడవైన బెలుంగుహాలను సందర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. బెలుంగుహాలతోపాటు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నేలబిలం మల్లేశ్వరస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలను సందర్శించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రదేశాలను సందర్శించినట్లు రష్య దేశస్థులు వెల్లడించారు.

# సుబ్బలక్ష్మి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**చాగలమర్రి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** మండలంలోని డీవనిపెంట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చెంచురెడ్డి సతీమణి సుబ్బులక్ష్మి(54)గుండెపోటుతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకుని ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, ఎంపిటిసి పత్తినారాయణ, సుబ్బయ్య, శ్రీధర్, శేషు రమేష్, వీరయ్య, రహిమాన్, సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

# ఈకేవైసీ జరిగిన పంటల పరిశీలన

**చాగలమర్రి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఈ పంట నమోదు ప్రక్రియను మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగుచేసిన వివిధ రకాల పంటల నమోదు వివరాలను రైతుల నుండి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ పంట నమోదు ప్రక్రియ ఈనెల 19వ తేదిన పూర్తి అయిందని ఈకేవైసీ పూర్తి అయిన తరువాతనే సదరు రైతు ఈ పంట నమోదు పూర్తయినట్లు తెలిపారు. ఇప్పటికి రబీ పంట కాలానికి సంబంధించి 3675 మంది రైతులు 13569 ఎకరాల్లో పంట నమోదు పూర్తయిందని వారిలో 3555 మంది రైతులు మాత్రమే ఈకేవైసీ పూర్తి చేసుకున్నరన్నారు. మిగిలిన 120 మంది రైతులు రేపటిలోగా పూర్తిచేసుకోవాలన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో జిల్లాకు 2,3వ స్థానాలు

: క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

**కర్నూలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా తరఫున ఆడుదాం ఆంధ్ర క్రీడలలో వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ మరియు కబడ్డీ క్రీడల్లో రెండు మరియు మూడవ స్థానాలను సాధించిన క్రీడాకారులను, నేతృత్వం వహించిన డి.ఎస్.డి.ఓ శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అభినందించారు. గురువారం సాయంకాలం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో... విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడలలో బాలికల వాలీబాల్ క్రీడలో రాష్ట్రంలో రెండవ స్థానం, షటిల్ బ్యాడ్మింటన్‌లో మూడవ స్థానం సాధించినారు. బాలుర కబడ్డి క్రీడలో మూడవ స్థానం సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అభినందించారు. వారు సాధించిన ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లను పరిశీలించి వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ఎల్లప్పుడూ భాగమై ఉండాలని, క్రీడల వలన ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండవచ్చని, క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, సమైక్య భావం పెరుగుతుందని, చదువులో కూడా బాగా రాణిస్తారని తెలియజేశారు. 9 ఫిబ్రవరి నుండి 13 ఫిబ్రవరి కు జరిగిన రాష్ట్రస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలలో కర్నూలు జిల్లా మామిదాలపాడుకు చెందిన క్రీడాకారులు వాలీబాల్ ఆటలో మరియు ఇతర క్రీడాకారులు బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడలలో మంచి నైపుణ్యం ప్రదర్శించారని వీరందరిని జిల్లా కలెక్టర్ అభినందించి భవిష్యత్తులో వీరు పాల్గొనే క్రీడలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలియ జేశారని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో సీఈవో సెట్కూర్ రమణ కూడ పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

**దేవనకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మార్చి 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్య క్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులందరికి పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ శైలేష్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సామాజిక ఆరోగ్య అధికారులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ శైలేష్ కుమార్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్ల వయసు గల పిల్లలందరికి పోలియో చుక్కలను తప్పక వేయించాలన్నారు. ముఖ్యంగా ప్రయాణంలో ఉన్న పిల్లలకు, బస్టాండ్‌లో, ఇటుకల బట్టీలలో పనిచేసే వారి పిల్లలను సంచార జాతుల వారి పిల్లలను రోడ్డు పనులు, భవన నిర్మాణం, క్వారీలలో చేస్తున్న వారి పిల్లలను గుర్తించి వారందరికి వ్యాక్సిన్ వేయాలని తెలిపారు. పల్స్‌పోలియో రోజున పిల్లలందరికి వ్యాక్సిన్ అందించాలని అలాగే మార్చి 3న వేసుకోకుండ తప్పిపోయిన పిల్లలకు మార్చి 4,5వ తేదీల్లో ఇంటింటికి వెళ్లి విచారించి బిడ్డలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కళ్యాణ్, చంద్రశేకర్, ఆస్పరి డాక్టర్ రఘురామిరెడ్డి, సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత, సత్యనారాయణ, మల్లికార్జున, ఖలీల్ పాల్గొన్నారు.

# పంజాబ్, హార్యానా రైతులపై కాల్పులకు నిరసన

**నందికొట్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

పంజాబ్, హార్యాన సరిహద్దుల్లో హార్యానా పోలీసులు రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. గురువారం స్థానిక సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ చేసి పటేల్ కూడలీలో రాస్తారోకో చేశారు. ఈ సంధర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వై. నరసింహులు మాట్లాడుతు వ్యవసాయాన్ని కార్పోరేటీకరించడానికి నరేంద్రమోడీ మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొని రావడానికి వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారని, కేంద్రం వెంటనే వ్యవసాయ చట్టాలను ఉపసంహ్మారించుకునే సంధర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తిరిగి రైతాంగం నేడు ఆంధోళనలు చేపట్టిందని, మోడీ రైతాంగాన్ని ఢిల్లీ సరిహద్దులకు రానీయకుండా తీవ్ర నిర్భంధాన్ని, అణిచివేత చర్యలను చేపట్టిందన్నారు. కాల్పుల్లో 24 ఏళ్ళ యువరైతు మరణించాడని, 162 మంది రైతులకు తీవ్రగాయాలు అయ్యాయని నరేంద్రమోడీ ఫాసిస్ట్ చర్యలకు ఇది పరాకాష్ఠ అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘీబావంగా ఆర్.పి.ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు బి.శేఖర్‌నాయుడు, ఏఐకెయంఎస్ జిల్లా కమిటీ సభ్యులు పుల్లన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో పొత్తుపెట్టుకునే పార్టీలను ఓడించండి

– ఆర్ఎండి వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్నం మాదిగ

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని బిజెపితో పొత్తుపెట్టుకునే పార్టీలను ఓడించకపోతే రాబోయే కాలంలో దళితులపై దళిత క్రైస్తవులపై, మహిళలపై దాడులు, అత్యాచారాలు, మారణహోమాలు అధికమవుతాయని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసి రాష్ట్రాన్ని, దేశాన్ని అదోగతిపాలుచేస్తాయని రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్న మాదిగ పేర్కొన్నారు. గురువారం కర్నూలులోని అంబేద కర్ భవన్‌లో ఆర్ఎండి కమిటీ అధ్యక్షులు బొర్రెల్లి వీరన్న మాదిగ అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతరత్నం మాదిగ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎన్ సోమసుందరి మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పార్టీలు టిడిపి, వైయస్ఆర్‌సీపీ మాదిగ మాలల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు వెచ్చించామని చెప్పుకొని ఓట్లు దండుకోవడం తప్ప చేసింది ఏమిలేదని ఆయన విమర్శించారు. షెడ్యూల్డ్ కులాలు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందినారంటే అది కాంగ్రెస్ పార్టీలో మాత్రమేనని పేర్కొన్నారు. మాల సామాజికవర్గానికిచెందిన దామోదరం సంజీవయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించారు. మన కులాలను, మన ప్రాంతాలను అభివద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది కనుక మనం ఎటువైపు ప్రయాణం చేద్దాం అలోచించండి మన సమాజం కొరకు మన జాతికొరకు రేపటి తరానికి బంగారు బాటలు వేయాలంటే మాదిగలు రావాల్సిందే. త్వరలో మాదిగల జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి ఏ పార్టీకి మాదిగల మద్దతు ఇస్తామనేది త్వరలో ప్రకటిస్తామని మాట్లాడారు.

# నిజాలను నిర్భయంగా రాస్తే దాడులా..?

– సిపిఐ నాయకులు నారాయణస్వామి



ఆలూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

నిజాలను నిర్భయంగా రాస్తే దాడులా.. అని సిపిఐ నాయకులు నారాయణస్వామి, భూపేష్, షాకీర్, గోపాల్, తెదేపా నాయకులు మద్దిలేటి, శివ, విష్ణులు అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి నందు మీడియా ప్రతినిధులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ బసవనగౌడ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యుజె జిల్లా నాయకులు స్వరూప్ కుమార్, చంద్రమోహన్, శ్రీధర్, సురేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రోద్భలంతోనే ఎమ్మెల్యేలు, వారి అనుచరులు మీడియా ప్రతినిధులపై పెద్దఎత్తున దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌర్జన్యాలు, దాడులను చేస్తున్న వైకాపా నాయకులను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె నాయకులు వీరభద్ర, యశోదకుమార్, సోము, భీమా, రాము, మోహన్, దానియేలు, ఎర్రిస్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చిట్యాల ఉరుసు ఉత్సవాలు

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో వెలిసిన తాత లాలుస్వామి ఉరుసు మహోత్స వా లు శుక్రవారం రోజు నుంచి ఆదివారం వరకు జరుగునని గ్రామపెద్దలు, ఉత్స వ కమీటీ స భ్యులు తెలిపారు. శుక్రవారం రోజు గంధం, శనివారం రోజు ఉరుసు, ఆదివారం రోజు కిస్తీ ని ర్వహిస్తామన్నారు. ఈ ఉత్స వాల సందర్భంగా పలు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామన్నా రు. శనివారం రోజు రాత్రి 10గంటలకు మాటివి రేలారేలారే గోపాల్ బృందం వారిచే జానపద సంగీత కార్యక్ర మాలు నిర్వహింపబడునన్నారు. శుక్రవారం నుంచి అంతర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహింపబడునన్నారు. ఈపోటీల్లో గెలుపొందిన వారికి రూ40వేలు, 30వేలు 20వేలు, 10వేలు, 5వేలు బహుమతులు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారు 77023542 67, 8555904658 నెంబర్లకు పోన్ చేసి సమాచారం మరియు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆదివారం కిస్తీ రోజున రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో విజయం సాదించిన ఎద్దుల యజమానులకు రూ60వేలు, 40వేలు, 30వేలు, 20వేలు, 10వేలు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే రైతులు 9440637027 , 9562025099, 7702630416 నెంబర్లకు పోన్ చేసి సమాచారం మరియు టోకెన్లు తీసుకోవాలని గ్రామపెద్దలు, ఉత్స వ కమీటీసభ్య లు తెలిపారు. ఈ మూడు రోజులు జరిగే ఉత్స వాల్లో పాల్గొనే భక్తులకు ఉచిత అన్నాదాన కార్యక్రమాలు దాతలు, ఉత్స వ కమీటి అద్వర్యంలో జరుగునన్నారు. ఈ ఉత్స వాల్లో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

# వలంటీర్ల సేవలు అసమానం



: వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్

**కర్నూలు రూరల్ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వలంటీర్ల సేవలు అసమానమని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ పేర్కొన్నారు. కర్నూలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించి ఉత్తమ వలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 372 మంది వాలంటరీలను సన్మానించి, మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేయడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది వలంటీర్లకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వం వలంటీర్లకు గతం కంటే ప్రోత్సాహకాలను పెంచిందని, సేవా వజ్ర కింద రూ. 45 వేల నగదు, సేవా రత్న నగదు రూ. 30 వేలు చొప్పున, సేవా మిత్ర పురస్కారం కింద రూ. 15 వేల చొప్పున బహుమతి ప్రదానం చేస్తున్నామని తెలిపారు. వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి, వారి సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ పురస్కారం అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో వలంటీర్లు చాలా బలమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. వలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర, అవార్డులతో సన్మానించడం సంతోషదాయకమని అన్నారు. పేదవారి గుండెల్లో గుడి కట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. మళ్లీ సంక్షేమ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ నాయుడు, జడ్పిటిసి ప్రసన్న కుమార్, వైస్ ఎంపీపీ నేహమియా, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్, ఎంపీటీసీ రామ్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పంచలింగాల వెంకటేశ్వర రెడ్డి, సింగవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఉల్చాల వాసు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు

**కర్నూలు రూరల్ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ;** వెంకయ్ పల్లె ఎల్లమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు బుధవారం రోజున ఆలయ పాలక మండలి చైర్మన్ ఆకుల మహేశ్వర రెడ్డి, ఆలయ ఈవో దినేష్ కుమార్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించగా హుండీ ఆదాయం 12,74,251గా నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ తాలూకా పోలీస్ సిబ్బంది, ఏ.పీ.జి.పి. బ్యాంకు బ్రాంచి గార్గేయపురం ఫీల్డ్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, ఎల్లమ్మ దేవస్థానం పాలకమండల సభ్యులు, ఆలయ పూజారులు చిన్నయ్య, ఎల్లరాజు, నారాయణ, బాలు, దేవాదాయ శాఖ సిబ్బంది సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా ఖబర్దారు నంద్యాల ప్రజలపై.. అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమికొడతారు

: బిజేపకి అవకాశము ఇస్తే నంద్యాలను అబివృద్ధి చేస్తాం



నంద్యాల, పిబ్రవరి 22, ప్రభాతవార్తప్రతినిధి :

నవనందలు కలిగిన నంద్యాల ప్రశాంతతకు నిలయము అలాంటి నంద్యాలల్లో ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమికొడతారని బిజేపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మధు అన్నారు. ప్రజల పోరు కార్యక్రమంలో బాగంగా గురువారము నంద్యాల పట్టణంలో బస్టాండు మీదుగా గాందీ చౌకు చేరుకుని అక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శిల్పా ఖబర్దారు అంటు హెచ్చరికలు జారీ చేశారు. నా వెనక బిజేపి వుందని గుర్తుపెట్టుకోవాలన్నారు బ్రిటీసు వారి మాదిరిగా వ్యాపారము కోసం వచ్చి రాజకీయంగా అదరిస్తే ఇండియా పాకిస్థాన్ ,మగాడు, మగోడు లేరని శిల్పామోహన్‌రెడ్డి శిల్పా రవిచేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. నంద్యాల ప్రజలకు రక్షణుడిగా వుంటానన్నారు. శిల్పా కుటుంభ దుష్ట పాలనకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. మీ మాట వినని పోలీసులపై కేసులు పెడతారు పోలీసులునడిరోడ్డుపై హత్యలు జరుపుతున్నారు. ప్రజలు అరాచకాలు అన్యాయాలు తెలుసుకుని ఓటు అనే అయుదముతో మీకు సమాది కట్టడానికి సిద్దం అయ్యారని చెప్పారు. మాట వినిని కౌన్సిలర్లపైనే కేసులు పెట్టేందుకు సిద్దం అయ్యారు శిల్పా కుటుంభము దురాగతాలు తెలియని వ్యక్తులు నంద్యాల్లో లేరన్నారు. మున్సిపాల్టిలో జీతము ఇంట్లో పని చేయించుకోవడము సిగ్గు చేటన్నారు. శిల్పా కుటుంబము బెదిరింపులకు భయపడే ప్రలు కాదన్నారు వైసిపి ప్రభుత్వం అరాచకాలు అవినీతి అక్రమాలు దురాగతాలు రాష్ట్రానికి జగన్ ప్రమాదకరమన్నారు. బాతర దేశంలో అంధ్రప్రదేశ్ ఒక బాగమే అని అదోగతి పాలు చేసిన రాష్ట్రాన్ని అదుకునేందుకు బిజేపి ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తుందని చెప్పారు. వైసిపి ప్రభుత్వంను గద్దెదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బిజేపికి అవకాశము ఇస్తే కేంద్రము నిదులతో అబివృద్ధి చేస్తామన్నారు. ఎపి అబివృద్ధి చెందాలంటే బిజేపికి అవకాశము ఇవ్వాలని కోరారు.

# సిపిఐ, బిసివై పార్టీ సంపూర్ణ మద్దతు

**మద్దికెర, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో అంబేద్కర్ నగర్‌లో కేవలం ఎస్‌సిలకే ఇక్కడ ఇంటి పట్టాలు ఇచ్చి కట్టించాలని గత 13రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి ఎస్‌సి కాలనీవాసులకు గురువారం బిసివై పార్టీ సమన్వయకర్త బురుజుల పక్కీరప్ప, సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు, కోదండ రాముడులు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా పాలించడం లేదని మేం పాలించిందే ప్రభుత్వం అనే ధోరణిలో వ్యవహరిస్తుందన్నారు. ఎస్‌సిల న్యాయమైన కోరికలు తీర్చడంలో ఈ నిర్లక్ష్యం ఏమిటని ఈ స్థలంపై డబ్బులు వల వేసి అందరి కులస్తులకు ప్లాట్లు పంచాలని కొందరు విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ స్థలం ఎస్‌సిలకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సిలకు కాకుండ ఇతర కులస్తులకు ఇక్కడ స్థలం కేటాయిస్తే సహించబోమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పారా రాఘవేంద్ర, జైభీమ్ మండల అధ్యక్షులు శాంతరాజు, పట్టణ అధ్యక్షుడు రత్నమయ్య, ఎరుకుల అంజి, బత్తిని ప్రసాద్, భోజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుపై హర్షం

**తుగ్గలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్‌లో ఈ విద్యాసంవత్సరం కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం పట్ల రాంకొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాటిల్ హారిక రెడ్డి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండేకల్ ఆర్ఎస్ పరిసర ప్రాంతాలలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు స్థానికంగా జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి వీలుగా ఒక మంచి సువర్ణ అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెండేకల్లు ఆర్ఎస్‌లో నిరుపేద విద్యార్థులు చదువుకై పదవ తరగతి ఎగ్జామ్స్ సెంటర్, గత కొన్ని సంవత్సరాలుగా మాతపడ్డ హాస్టల్ పున:ప్రారంభం, హైస్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో చేయడం జరిగిందన్నారు. పెండేకల్ ఆర్ఎస్‌లో జూ. కళాశాల ఏర్పాటుతో ఎన్నో ఏళ్ల కల ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మలకు అండగా నిలవాలని వారు కోరారు.

# మంత్రి గుడివాడ అమర్నాధ్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు

**కరూ ్నలు న్యూసిటి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మతిస్థిమితం లేకుండా మాట్లాడడం మొదలుపెట్టారని ఆయన సీటు ఇచ్చే పరిస్థితి వైసీపీలో పార్టీలో కనబడడం లేదు కనుక ఏదో ఒకరకంగా తిడుతూ ప్రెస్‌మీట్ పెడితే కనీసం జగన్ దృష్టిలో పడదామనుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. గురువారం ఒక దిక్కుమాలిన ప్రెస్‌మీట్ పెట్టాడు కానీ ఈరోజు ఆయన చెప్పిన కుండలో అన్నం వండి లోకేష్‌బాబుకు పంపిస్తాను అని చెప్పాడు. బాబు గుడివాడ అమర్నాధ్ జూన్ నెల తరువాత నీకు వైజాగ్ రామకృష్ణ బీచ్‌లో అకుండలు పెట్టుకొని అన్నం పప్పు ఇంకా నీవు చెప్పిన రకాలు చేసి అమ్ముకునే దానికి నేను లోకేష్‌బాబుకు చెప్పి అక క్డ స్థలం ఇప్పిస్తాను. కొద్దిగా మాట్లాడేటప్పుడు పద్ధతిగా వుంచే మంచిగా ఉంటుందన్నారు.

## కోర్టుకు హాజరైన విద్యార్థి సంఘాల నాయకులు



**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సి,బిసీ సాంఘీక సంక్షేమ ప్రీ మెట్రిక్ హాస్టలను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించి, రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేస్తూ గత ఆరు నెలల క్రితం ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని అడ్డుకొని నిరసన చేసిన విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడం చాలా దారుణమని తెలిపారు. ఈసంధర్బంగా గురువారం వాయిదా సంధర్బంగా ఎమ్మిగనూరు కోర్టుకు విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్, వీరేష్‌యాదవ్, మహేంద్రబాబు, శేఖర్, ఉదయ్, ఆఫ్రిది, రఘునాథ్, విజేంద్ర, ఖాజా, నాగరాజులు హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ,బిసీ వసతి గృహాలలో రెగ్యులర్ వార్డెన్స్ నియమించాలని, ఇప్పుడు ఉన్న గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తాం అన్నారు.

## 24వతేదీ నుంచి 26 వరకు ప్రతిష్ఠా కార్యక్రమాలు

**నేడు ప్రతిష్ఠా విగ్రహాల ఊరేగింపు**



**నందికొట్కూరుటౌన్, పిబ్రవరి, 22, ప్రభాతవార్త :** పట్టణంలోని పూర్వపు కోట వీధిలో వెలసిన శ్రీ కోట వీరభద్ర మల్లికార్జునస్వామి, చిన్న వీరభద్రస్వామి దేవాలయ జీర్ణోద్ధరణ పనులు దాదాపు పూర్తి కావడంతో ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య, వీరభధ్రస్వామి, నందీశ్వర, నాగదేవత, నవగ్రహ, మహాలక్ష్మి, సరస్వతీ, పార్వతీ, సప్తమాతృక మల్లికార్జున, శివలింగం ధ్వజస్తంభం, బలిపీఠ, గోపుర కలశ, యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతిష్ఠ దేవతామూర్తుల విగ్రహాలు నేడు నందికొట్కూరుకు చేరుకోనున్నాయని, సుంకులమ్మ గుడి నుంచి విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి చేర్చుతామని నిర్వాహకులు తెలిపారు. 24వ తేదీన శ్రీ గంగా పూజ, గోపూజ, ఆలయ యాగశాల ప్రవేశం, గణపతి పూజ, శైవ పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, రక్షా బంధనముతో పాటు సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం, రక్షోఘ్నహోమం, వాస్తు హోమం, సుబ్రహ్మణ్య హోమం నిర్వహించనున్నారు. 25న ఆవాహిత కలశ మండప పునఃపూజ, నూతన యంత్ర విగ్రహాలకు పంచగవ్య, పంచామృత అభిషేకం, నాగదేవతాహోమం, నవగ్రహ హోమం, దేవి హోమం, మన్యుహోమం, ఆవాహిత కలశ దేవతా హోమం, జీవచైతన్య సిద్ధి కోసం ధాన్యధివాసం, హారతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 26న ఉదయం యంత్ర విగ్రహాలకు అభిషేకం, పీఠ సంస్కారము నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వీరశైవులతో పాటు భక్తులు, పట్టణ ప్రజలు ప్రతిష్ఠా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్



**మిడుతూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త;** మండలంలోని పీరుసాహెబ్‌పేట గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి పరిష్కరించారు. గ్రామంలో తాగునీటి సమస్య నెలకొనడంతో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వెంటనే జోక్యం చేసుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్‌కు సూచించారు. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ తన పొలం నుంచి గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యేవిధంగా చర్యలు చేపట్టాడు. దీంతో తాగునీటి సమస్య పరిష్కారమయ్యింది.

## మహిళలు ఆర్థికంగా ఎదుగుదల చెందాలి



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** మహిళల ఆర్థికంగా ఎదుగుదల కావాలని శిల్పాసేవా సమితి చైర మ్రన్ నాగిని రవిసింగారెడ్డి అన్నారు. గురువారం 17వ వార్డు విశ్వనగర్‌లో శిల్పా సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను విశ్వనగర్‌లో ప్రారంభించారు. ఈసందర ్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లడుతూ ఈసెంటర్ ద్వారా టైలరింగ్ నందు ఉచిత శిక్షణ సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో గత 25 శిల్పాసేవా సమితి అధ్వర్యంలో నిరంతరాయంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు ప్రధానంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంకు, శిల్పా సిల్క్ డెవలప్ మెంటు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఉచితంగా మహిళలకు కుట్లు, అల్లికల యందు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంకు డైరెక్టరు పూర్ణిమ, కౌన్సిలర్ సుబ్బలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.


## రైతు భరోసా కేంద్రాల ద్వారా జొన్నలు కొనుగోలు చేస్తాం

**వెలుగోడు,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** మండలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన జొన్ననలను కొనుగోలు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. గురువారం రేగడగూడూరు,వేల్పనూరు గ్రామ జొన్నసాగు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 2023-24 రబీ సీజన్లో వెలుగోడు మండల రైతులు 1450 ఎకరాలలో జొన్న పంటను సాగు చేశారని, జొన్న పంటను కింటాల్ రూ.3180లతో ప్రభుత్వం కొనుగోలు చేయనుందని ఆయన తెలిపారు. అదే విధంగా హామాలి రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఎఫ్ఎక్యూ నాణ్యతకు లోబడి కొనుగోలు ఉంటాయని ఏఓ తెలిపారు. ఈ ఆవకాశాన్ని రైతులు సధ్వినియోగం చేసుకోవాలని ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మిప్రసన్న, రూప రైతులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** మండలంలో బైచిగేరి క్రాస్ వద్ద వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో సాయిసేవక్‌లు సాయిబాబాకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు, మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సాయిబాబాకు పాలాభిషేకం చేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. సాయంత్రం స్వామి వారిని పల్లకిలో ఉంచి ఊరేగించారు. ఈ పూజల్లో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చిన దళితులకు భూములు చూపాలి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరు గ్రామానికి చెందిన బీసిలు,దళిత 40 కుటుంబాలకు 1996లో అలగనూరు పొలిమేరలో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని అయితే ఇంత వరకు భూములు చూపలేదని వెంటనే భూములు చూపాలని కోరుతు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందికొట్కూరులో ఆత్మకూరు ఆర్డీఓ దాసుకు వినతి పత్రం అందజేశారు. గురవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, కె.బాస్కర్‌రెడ్డి, టి.గోపాలక్రిష్ణ రెవెన్యూ కార్యాలయం వద్ద మాట్లాడుతు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని వాటిపై బ్యాంక్ ఋణాలు, ప్రభుత్వం ద్వారా సబ్సిడి విత్తనాలు ఎరువులు పంపిణి చేశారేకాని భూములు మాత్రం ఇవ్వలేదన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో మిగుల భూములు గుర్తించి పంపిణి చేస్తామని హామీ ఇచ్చిరని దానికి అనుగుణంగా వెంటనే సమస్యను పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. సిపియం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మద్దమ్మ జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు



**మద్దికెర,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఈ నెల 24వ తేదీన మద్దమాంబ దేవి తిరునాలను పురస్కరించుకుని ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జడ్పిటిసి మురళీధర్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మద్దమాంబ తిరునాల పురస్కరించుకుని పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు,రథం పరిసరాలలో మట్టి చదును చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతిఏటా కర్ణాటక,తమిళనాడు,తెలంగాణ నుండి వేలాదిమంది భక్తాదులు అమ్మవారిని తిరునాల రోజున దర్శించుకోవడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నీలకంఠరాయుడు,పంచాయతీ సలహాదారుడు అంజి,డిఎస్ శ్రీను,ఎంపిటిసి గద్దల అంజి,ముస్తూరు రామాంజి,కృష్ణయ్య యాదవ్,జంబునాథ్‌రాయుడు,గంధం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామికి శేషవాహన సేవ



**దేవనకొండ,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి వారికి బ్రహ్మోత్సవాల సందర్బంగా శేష వాహన సేవ జరిగింది. స్వామి,అమ్మవార్లను శేషవాహనంపై ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి,ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి,భక్తులు పాల్గొనా న్నరు.

## అగసనూరు గ్రామసేవకుడు మృతి..

**:-రూ.15వేలు ఆర్థిక సాయం అందజేత..**



**అగసనూరు(కోసిగి), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అగసనూరు గ్రామ సేవకుడు తలారి మారెయ్య(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు.. దీంతో విషయం తెలుసుకున్న తహశీల్దార్ మురళీ, ఉపతహశీల్దార్ రుద్రగౌడ్‌లు గ్రామసేవకుడి మృతికి సంతాపం ప్రకటించారు.. అనంతరం మృతి చెందిన మారెయ్య భూస్థాపితం నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సహాయం చేసారు.. ఈ మేరకు విఆర్‌వో బసవరాజు, రాఘవేంద్రలు గ్రామానికి చేరుకుని తలారి మారెయ్య మృతి పట్ల కుటుంబానికి తహశీల్దార్ల తరుపున సంతాపం ప్రకటించి రెవిన్యూ శాఖ నుండి వచ్చిన ఆర్థిక సహాయం రూ.15వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళిలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ వర్ధంతి పురస్కారించుకొని నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి ఘనంగా నివాళిలు అర్పించారు. గురువారం పట్టణంలోని ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకుంటూ



విద్యారంగానికి మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుల్తాన్ ఖాద్రి, ముజ్బుర్ రహ మాన్, తెలుగు యువత నాయకులు బాలు, నరేష్, వంశీ పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో స్థల రిజిస్ట్రేషన్ కోసం మహిళల తిప్పలు



**కొత్తపల్లి,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** మండలంలోని జగనన్న కాలనీలో స్థలం రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు గంటల కొద్ది సచివాలయాల వద్ద పడిగాపులు కాయవలసి వస్తున్నదని మహిళలు వాపోతున్నారు. గురువారం ఎర్రమఠం సచివాలయంలో నెట్వర్క్ సమస్యతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సక్రమంగా జరగకపోవడంతో ఎర్రమఠం గూడెం చెందిన చెంచులు తహసిల్దార్ కార్యాలయం ముందు కూర్చోని పడిగాపులు కాశారు. అందులో కొంత మంది చిన్న పిల్లల తల్లులు ఉండడంతో వారి భాధలు వర్ణణాతీతం. సచివాలయాలు ఉన్నా పనులు సక్రమంగా జరగడంలేదని, రెవెన్యూ కార్యాలయం, ఎం.పి.డి.ఓ. కార్యాలయాలకు వెళితేనే పనులు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఎర్రగూడూరులో ఉచిత పశువైద్య శిబిరం



**పాములపాడు,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామంలో పి.ఎస్.ఎస్.ఎడ్యూకేషనల్ డెవలప్మెంట్ సొసైటి సెక్రటరీ మరియు బీసి జాతీయ కార్యదర్శి డా.బత్తుల సంజీవరాయుడు సహాకారంతో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పంధన లభించింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్.బాస్కర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ పశువులను పరీక్షించి దూడలకు నట్టల నివారణ మందులు, ఎదకురాని పశువులకు టాబ్లెట్స్, పాల దిగుబడి పెరిగేందుకు, ఎద్దులకు ఆకలి పెరిగేందుకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. అలాగే ఏపి మిల్క్ ప్రొక్యూర్మెంట్ మరియు ఎన్ఫోర్మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్డ్స్ యాక్ట్ 2023పై అవగాహన కల్పించారు. జంతువుల వ్యాధి పట్ల రైతులు అవగామాన కలిగి ఉండాలని బత్తుల సంజీవరాయుడు సూచించారు.

## తిరుపాడులో కాలినడకన వెళ్లే భక్తులకు అన్నదానం ఏర్పాటు

**గడివేముల, ఫిబ్రవరి22, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలో ఈనెల 23వ తేదీ నుంచి మార్చి 5వ తేదీ వరకు శ్రీశైలంకు కాలినడకన వెళ్లే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అలాగే కాలినడకన వెళ్లే భక్తులకు భిక్షతోపాటు, అవసరమైన మెడిసిన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని యుగంధర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాము చేసే ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శివభక్తులు భాగస్వాములై శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునుడి అనుగ్రహం పొందాలని శివనాగిరెడ్డి కోరారు.

## వైభవంగా హజరత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ ఉరుసు



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైచిగేరి పంచాయతీ ఎస్ కొండాపురంలో వెలసిన ఉరుసె షరీఫ్ హాజరత్ సయ్యద్ షాహ మోయినుద్దీన్ ఖాద్రీ(గొర్రెల తాత) ఉరుసు మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. దర్గా నిర్వాహకులు షేక్ అక్తర్ భాషా ఖాద్రీ ఆద్వర్యంలో ఉరుసు ఉత్సవాలు జరిగాయి. ఉరుసు సంద ర్బంగా ఉరుసె షరీఫ్ హాజరత్ సయ్యద్ షాహ మోయినుద్దీన్ ఖాద్రీ(గొర్రెల తాత)కు కాయ,పూలు, కర్పూరం సమర్పించి చక్కెర చదివించి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. నేడు శక్రవారం జియారత్ కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగియనున్నాయి. ఉరుసు సందర్బంగా తాతను దర్శించుకోవడానికి ఆదోని,కపటి,బైచిగేరితో పాటు ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత సేవలు



**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** రిటైర్డ్ ఉపాధ్యాయులు,కీ.శే.లు పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలంలో విస్తృత సేవలు అందించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని సాయిసదన్ ఆడిటోరియంలో పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల శాంతిరామ్ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పలువురు వైద్యులు ఈ మెగా వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు చికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో ఉచిత మినరల్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి తాగునీటిని అందిస్తున్నామని,బెలుం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.వివిధ గ్రామాల్లో పేద విద్యార్థులకు పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతిరామ్ ఆసుప్రతి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్ బాధితులకు వీల్‌చైర్ల పంపిణి



**ప్యాపిలి పిబ్రవరి22(ప్రభాతవార్త):** ఫ్లోరోసిస్ వ్యాధికి గురై నడవలేని వారికి ప్యాపిలిప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం జడ్పిటిసి శ్రీరామిరెడ్డి, ఎమ్పిడివో సాయిమనోహర్,జిల్లా ఫ్లోరిసిస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టరు సుధాకర్ ఆద్వర్యంలో వీల్‌చైర్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటిలో ఫ్లోరైడ్ శాతం 1.5ఎంజి కంటే ఎక్కువగా ఉంటే ఫ్లోరిసిస్‌కు గురవుతారని, ఆర్వో పిల్టర్ నీటిని తాగాలని సూచించారు. నీటిని పరీక్ష చేయించుకోవాలని, కూరగాయలు, ఆకుకూరలు, పండ ఉల తీసుకోవాలని కోరారు. ఫ్లోరోసిస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాదికారి వాణిశ్రీ, సిబ్బంది విజయ్‌కుమార్, రాఘవేంద్రగౌడు, మనోహర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి లక్ష్మిరెడ్డికి నివాళులర్పించిన ఆర్థిక మంత్రి బుగ్గన



**బేతంచెర్ల,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**

మున్సిపల్ చైర్మన్ తండ్రి చెన్నారెడ్డి లక్ష్మిరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డితో ఆయనకున్న అనుబంధాన్ని మంత్రి స్మరించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చడం జరిగింది.ఆయనతోపాటు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## రామ్‌కో ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం




**పెట్నికోట(కొలిమిగుండ్ల),ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ సిమెంట్ ఉత్పత్తి కంపెనీ రామ్‌కో సిమెంట్ వారి ఆధ్వర్యంలో పెట్నికోట గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర ్భంగా గ్రామానికి చెందిన 153 మంది వివిధ రకాల రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులను ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామాల్లో సామాజిక బాధ్యతలో భాగంగా రామ్‌కో సిమెంట్ పరిశ్రమ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సైతం క్రమం తప్పకుండా ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు రామ్‌కో సిమెంట్ పరిశ్రమ యూనిట్‌హెడ్ రెడ్డి నాగరాజు ఓ ప్రకటనలో వెల్లడించారు.సామాజిక బాధ్యతలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు.

## మండల సర్వసభ్య సమావేశం



**సిబెళగల్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఎంపిడివో శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి మండలంలోని ఆయా శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు.కార్యక్రమంలో భాగంగా ఎంపిపి బొంతల మునెప్ప మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పట్ల సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని,వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



**హొళగుంద,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని యువనేత ఎస్‌కె గిరి,ఎస్ఓ దివ్యభారతిలు అన్నారు. గురువారం హొళగుందలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినలు కష్టపడి కాకుండ..ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండ పరీక్షలు రాయాలన్నారు. పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు,పాఠశాల,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా...
# ఖాళీగా ఏపిఓ కుర్చీ..



:- అస్థవ్యస్థంగా ఉపాధి హామీ పథకం

:- తూతూమంత్రంగా ఉపాధి పనులు

:- రెండు,మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకం కార్యాలయం కొనసాగుతుంది. అయితే ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఏపిఓను రెండు నెలల క్రితం విధుల నుండి జిల్లా అధికారులు తప్పించడంతో అప్పటి నుండి నేటి వరకు ఏపిఓ కుర్చీ ఖాళీగా ఉండడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో అమలవుతున్న ఉపాధి పనులు తూతూమంత్రంగా జరుగుతున్నాయి. అలాగే రెండు,మూడు నెలలుగా ఉపాధి పనులకు చేసిన వేతనాలు హౌసింగ్ లబ్ధిదారులకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నామని పలు గ్రామాల కూలీలు,హౌసింగ్ లబ్ధిదారులు వాపోతున్నారు. కార్యాలయంలో ఏపిఓ లేకపోవడం వల్ల ఉపాధి హామీ పథకం అస్థవ్యస్థంగా తయారైందని కూలీలు ఆరోపిస్తున్నారు. తమ పనుల కోసం వేతనాల కోసం కార్యాలయానికి వెళితే తమను ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయానికి ఎప్పుడు వస్తారో..ఎప్పుడు పోతారో..తెలియని పరిస్థితి ఉందని ఇంచార్జ్ ఏపిఓను అడిగినా తమకు సరైన సమాధానం చెప్పడం లేదని వాపోతున్నారు. రెగ్యులర్ ఏపిఓ ఉన్నప్పుడే కార్యాలయానికి అంతంత మాత్రమే వచ్చే ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపిఓ రెండు నెలలుగా లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు సరిగా పనిచేయడం లేదని కూలీలను కూడా సరిగా పట్టించుకోవడం లేదని తమ భాదలు ఎవరికి చెప్పుకోవాలని పలు గ్రామాల కూలీలు ప్రశ్నిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఉన్న ఎంపిడిఓ ఉపాధి పనులపై దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పనిచేయని కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లను అధికార పార్టీ నాయకులు వెనకేసుకురావడం వల్లే కూలీలకు న్యాయం జరగడం లేదని గ్రామాల్లో పలువురు చర్చించుకుంటున్నారు. ఉపాధి హామీ పథకంలో ఇటీవల అక్రమాలు జరగడంతో బహిరంగ విచారణలో జిల్లా అధికారులు ఏపిఓతో పాటు ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేసినా మిగతా ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరులో మార్పు రాలేదని అసలే గ్రామాల్లో పనులు లేక చాలామంది వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్లారని ఉన్న వారికి కూడా సక్రమంగా పనులు కల్పించకుండ నిర్లక్ష్యం చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. కేవలం ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీ నాయకులు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పట్టించుకోవడం లేదని ఎన్నో అప్పులు చేసి ఇల్లు నిర్మించుకుంటే ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా తమకు రావాల్సిన బిల్లులు సకాలంలో పెట్టకుండ ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని హౌసింగ్ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎంపిపి శ్రీవిద్య మరియు అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకుని ఎన్ఆర్ఈజిఎస్ కార్యాలయాన్ని విజిట్ చేసి పనిచేయని ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలని అలాగే కార్యాలయానికి రెగ్యులర్ ఏపిఓను నియమించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మరీ ముఖ్యంగా ఇప్పటివరకు మండలంలో రెండు,మూడు గ్రామాల్లో ఉపాధి పనులు అసలే జరగడం లేదని కేవలం మండలం మొత్తం 1000 నుండి 1200మంది కూలీలు మాత్రమే హాజరవుతున్నట్లు తెలుస్తోంది. పెద్దకడుబూరు మండలంలో అస్థవ్యస్థంగా తయారైన ఉపాధి హామీ పథకాన్ని గాడిలో పెట్టాల్సిన భాద్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులపై ఎంతైనా ఉంది.

# అదే ఆయన సైన్యం..!

- నందికొట్కూరు వైకాపా సమన్వయకర్త ధారా సుధీర్



**మిడుతూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త;** పథకాల అమలులో అవాంతరాలు, ఆటంకాలు లేకుండా, అవినీతికి తావు లేకుండా పేద కుటుంబాలకు నేరుగా సంక్షేమ పథకాలు అందజేసే దృఢ సంకల్పంతో సృష్టించబడినదే వలంటీర్ల వ్యవస్థ, అదేసీఎం జగన్ సైన్యం అంటూ నందికొట్కూరు నియోజకవర్గ వైకాపా కన్వీనర్ ధారా సుధీర్ అన్నారు. నిస్వార్థంగా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో వలంటర్ల సహకారం వెలకట్టలేనిదని, మరువలేనిది, దీనికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గౌరవ పురస్కారం కార్యక్రమం మండలకేంద్రంలోని మిడుతూరులోని మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధారా సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వలంటీర్ల వ్యవస్థను ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఏమీ ఆశించకుండా సర్వీస్ చేసే వ్యవస్థ వలంటరీ వ్యవస్థ అంటారు, అలాంటి వ్యవస్థను ఎవరు ఆపాలన్నా సర్వనాశనం అవుతారన్నారు. వంద మంది వలంటీర్లతో మాట్లాడితే పది వేల మందితో మాట్లాడినట్లు లెక్క అని, ఇలాంటి అరుదైన వ్యవస్థను రద్దు చేయాలంటూ ప్రతిపక్ష పార్టీ కుట్రతో విమర్శలు చేస్తూ గగ్గోలు పెడుతుందన్నారు. కనుక ఇలాంటి వ్యవస్థ జాగ్రత్తగా పది కాలాలపాటు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ పథకాలు మరింత అభివృద్ధి చెంది ఎలాంటి అడ్డంకులు లేకుండా అమలు కావాలంటే మరోసారి సీఎంగా జగనన్నను మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వలంటీర్లు పడుతున్న కష్టానికి తగ్గ వేతనం సరిపోవడంలేదనేది నాకు తెలుసు అని, కనుక ఎన్నికల అనంతరం ఈ విషయాన్ని సీఎం జగనన్న దృష్టికి తీసుకెళ్లి వలంటీర్లకు వేతనాలు పెంచేవిధంగా కృషి చేస్తానని ధారా సుధీర్ హామీ ఇచ్చారు. అనంతరం సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు అందుకున్న వలంటీర్లను అధికారులు, ప్రతినిధులు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నబిరసూల్, సర్పంచులు తమ్మిదల ఉషారాణి, జయలక్ష్మమ్మ, కృష్ణవేణి, ఇందిరమ్మ, పేరెడ్డి వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, స్వామిరెడ్డి, ఫణిభూషణ్‌రెడ్డి, మదర్సా, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రవికుమార్, సుంకేసుల కురువ రాముడు, మల్లు శివనాగిరెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి, జలకనూరు పుల్లయ్య, అధికారులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వాలంటరీలే కీలకం..!

:- ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి




**ఆలూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవర త్నాల పథకం ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వాలంటరీలే కీలకమని ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. గురువారం ఆలూరు ఎంపిడిఓ కార్యాలయం నందు వాలంటరీలకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రజ లకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సంకేమ కార్యక్రమాల అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న వాలంటరీలకు సిఎం జగన్ నగదు ప్రోత్సాహకాలు సేవావజ్ర,సేవారత్న,సేవామిత్ర అవార్డులను వాలంటరీలకు అందచేయడంతో సంక్షేమ పథకాల అమలులో వారు మరింత ఉత్సాహంతో తమ విధులు నిర్వహించడానికి అవకాశం ఉందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను పార్టీలకు అతీతంగా అందరికి అందించే భాద్యత కూడా వాలంటరీలదేనని ఆయన అన్నారు. అనంతరం సేవావజ్ర,సేవామిత్ర,సేవారత్న పొందిన వాలంటరీలకు ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,చిప్పగిరి మండల కన్వీనర్ జూటూరు మారయ్యల చేతుల మీదుగా అవార్డులను అందచేశారు. ఎంపిపి రంగమ్మ, నాయకులు కుమార్,శ్రీరాములు,ఎంపిడిఓ నరేంద్ర,వైకాపా నాయకులు రామాంజనేయులు,వీరేష్,కన్వీనర్ ఈరన్న పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ



**నందికొట్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో రూ.2.32 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టేందుకు గురువారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి భూమి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణ ప్రజలకు సౌలభ్యంగా ఉండేందుకు అన్ని హంగులతో నూతన భవనం ఏర్పాటు అవుతుందని, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కృషితో మున్సిపాలిటి అభివృద్ధి చెందుతుందన్నారు. సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి నందికొట్కూరు మున్సిపాలిటికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామ పసంచాయితీ ఏర్పడినప్పటి నుండి పాత కార్యాలయంలోనే సరి అయిన విభాగాలు లేకున్నా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన కార్యాలయం ఎంతో అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన వెంటనే అమోదం తెలుపుతు నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కో-ఆప్షన్ మెంబర్ శ్రీనువాసరెడ్డి, అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు కాటెపోగు చిన్నరాజు, అల్లూరి క్రిష్ణ, చాంద్‌బాష, షేక్ నాయబ్, చెరుకు సురేష్, పి.శాంతకుమారి,జె.రాధిక, లాలుప్రసాద్, హామీద్, వైకాపా నాయకులు ఉస్మాన్‌బేగ్, రజినికుమార్‌రెడ్డి,రవీంద్రారెడ్డి, బొల్లెద్దుల రామక్రిష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మసీదుపురంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని మసీదుపురం గ్రామంలో గురువారం ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయ నాగేశ్వర రెడ్డి పర్యటించారు. ముందుగా గ్రామంలో వెలసిన శ్రీల క్ష్మీనరసింహ స్వామి రథోత్సవం సంధర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలసి మెలసి ఉండే విధంగా చల్లగా దీవించాలని స్వామిని మనసారా కోరుకున్నారు. అనంతరం వైసిపి అరాచకాలను ప్రజలకు వివరిస్తూ టిడిపి ప్రభుత్వం అధికారంలో రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజలకు వివరించారు.

# ఆర్టీసి పునర్‌వైభవానికి కృషిచేస్తాం

- ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

- నంద్యాల - చెన్నై బస్సు సర్వీసు పునఃప్రారంభం



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఆర్టీసి సంస్థ అభివృద్ధి పునర్‌వైభవానికి తమ వంతు కృషిచేస్తామని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పేర్కొన్నారు. గురువారం నంద్యాల ఆర్టీసి బస్టాండ్ నందు ఆర్ఎంఓ అధ్వర్యంలో నంద్యాల - చెన్నై బస్సు సర్వీసు 6444ను ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పునఃప్రారంభించారు. ప్రయాణికులు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నంద్యాల నుండి చెన్నైకి ఉన్న బస్సు సర్వీసు నిలుపుదల కావడం జరిగిందన్నారు. అయితే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసి చైర్మన్ మల్లిఖార్జునరెడ్డితో సంప్రదించి నంద్యాల - చెన్నై బస్సు సర్వీసును పునఃప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రానున్న రోజుల్లో నూతన బస్సు సర్వీసులు నంద్యాల వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసి బస్సుల్లో నెలకొన్న పలు సమస్యలను ఆర్ఎంఓ దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు యూనియన్ ప్రతినిధుల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆర్ఎంఓతో సం ప్రదించి చర్యలు తీసుకుంటామని అంతేకాక సిఎం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో 6 నూతన బస్సుల సర్వీసులను ప్రయాణికులకు అన్నిరకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆర్ఎంఓ మాట్లాడుతూ నంద్యాల - చెన్నై బస్సు సర్వీసును ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కృషితో తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈబస్సు ప్రతిరాత్రి నంద్యాల నుండి 9 గంటలకు బయలుదేరి ఉదయం చెన్నైకి 6.40 గంటలకు చేరుతుందని అలాగే చెన్నై నుండి రాత్రి 8 గంటలకు బయలుదేరి నంద్యాలకు ఉదయం 6 గంటలకు చేరుతుందన్నారు. ముందస్తుగా ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం ఉందని ఈబస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆర్టీసి రాష్ట్రవ్యాప్తంగా హైయర్ బస్సులు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా నంద్యాల జిల్లాకు 20 నూతన హైయర్ బస్సులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎం రజియా సుల్తానా, డిపో మేనేజర్ గంగాధర్‌రావు, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, ఆదిరెడ్డి, లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ఇసుక దందా.. కలెక్టర్లకు కనిపించడం లేదా

-కేంద్ర పర్యావరణశాఖ నివేదికపై జగన్‌రెడ్డి ఏమి సమాధానం చెబుతారు-బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వం పర్యావరణశాఖ, అటవీమంత్రిత్వశాఖ హైకోర్టుకు తెలిపింది. ఎన్జీటి అదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి)ఎంఓఈఎఫ్ అధికారులు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పరిశీలించారని భారీ యంత్రాలతో ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నట్లు తేల్చారని చెప్పారు. ఇసుక తవ్వకాల్లో పెద్ద ఎత్తున ఉల్లంఘనలు జరుగుతున్నాయి. రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు సంస్థ గత సంవత్సరం ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు ఇసుక తవ్వకాలకు కొత్తగా పర్యావరణ అనుమతులు జారీచేయలేదన్నారు. అయినా సరే భారీ యంత్రాలతో 24 గంటలు తవ్వేస్తు ఒక్కో రీచ్ నుంచి వేయి య నుంచి 2 వేల టన్నుల ఇసుక తరలిస్తున్నారు. చేతిరాతతో వేబిల్లులు ఇస్తు కంప్యూటరైజ్డ్ బిల్లులు లేవు, సిసి కెమెరాలు లేవు. రాష్ట్రంలో ఉన్న రీచ్‌ల వివరాలు అడిగితే గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు. డిసెంబరు నుండి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో జీసికెసి ప్రాజెక్టు సంస్థ భారీ యంత్రాలతో ఇసుక తవ్వుతోంది. దీనికి ఎటువంటి అనుమతులు లేవని పేర్కొంటున్నారు. ఈనెల 19న అంబేద్కర్ కోనసిమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ రీచ్‌లో ఎంఈఓఎఫ కమిటీ పరిశీలిస్తే అక్కడ జేసిబిలతో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయంటూ వాటి ఫోటోలతో సహా నివేదిక స్పష్టం చేసింది. కానీ కలెక్టర్లు మాత్రం రాష్ట్రంలో అక్రమ మైనింగ్ జరగలేదని నివేదిక ఇవ్వడం సిద్దపడటం సిగ్గుచేటన్నారు. సమావేశంలో బిటి నాయుడుతో పాటు టిడిపి నాయకులు గౌరు చరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్టు ఇస్తారో లేదో చూసుకో..

సెంటున్నర స్థలాలకు కోట్లు ఎవ్వరిస్తారు

ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



**ప్యాపిలి పిబ్రవరి(ప్రభాతవార్త):** ముందుగా నీకు టికెట్టు ఇస్తారో లేదో చూసుకో తరువాత పోటి చేయవచ్చని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పరోక్షంగా ధర్మారం సుబ్బారెడ్డికి చురకలు అంటించారు. ప్యాపిలిలోని షాదీఖానాలో గురువారం భూ పంపిణి కార్యక్రమం కింద రైతులకు వ్యవసాయసాగు భూమి పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే సెంటున్నర స్థలం ఇస్తామని టిడిపి నాయకులు అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని, స్థలాలు ఇవ్వడానికి అయ్యే 50కోట్ల రూపాయలను ఎవ్వరిస్తారని ప్రశ్నించారు. పాతగోడలకు రంగులు కోట్టి ప్రారంభిస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేయడం అలవాటు అయిందని ధ్వజమెత్తారు. పచ్చనాయకులు నాలుగు దశాబ్దాలుగా చేసిన అభివృద్ధి శూన్యమని నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపించామని స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వం పారదర్శకతతో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నదని గుర్తు చేశారు. గతంలో పాలకులు భూకబ్జాలు, ఆక్రమణలు చేయడమే పనిగా పాలించారని ధ్వజమెత్తారు. డిపట్టా 3,600 ఎకరాల భూమిని 2100 మందికి పంపిణి చేశామని వివరించారు. బాబు ష్యూరిటి ప్రజలకు గ్యారంటి నిర్వహిస్తున్నారని బాబుకే గ్యారంటి లేదని, ప్రజలకు ఏమి గ్యారంటి ఇస్తారని ఎద్దేవా చేశారు. ఎన్నికల స్టంట్‌లో భాగంగా గ్యాస్ సిలెండర్ల రాయితీ, మహలక్ష్మి పథకం పేరుతో ఆడపిల్లలకు నగదు, సెంటున్నర ఇళ్ళ స్థలాలు, డ్వాక్రా మహిళలకు వడ్డి మాఫి చేస్తామని హామీలు ఇస్తున్నారని విమర్శించారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి పైపులైన్ ద్వార కృష్ణాజలాలను గ్రామాలలో ఇంటింటికి అందిస్తామని ప్రకటించారు. ప్యాన్ ఇంటిలో, సైకిల్ ఇంటి బయట, టిగ్లాస్ సింక్‌లో ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రజలు నమ్మి ఓటు వేసినందు వల్లనే ప్యాపిలి అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఏపిఐఐసి డైరెక్టరు బోరెడ్డి పుల్లారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మండల వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, ప్యాపిలి సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి పాల్గోన్నారు.

# మహిళల అభ్యున్నతే జగన్ లక్ష్యం..

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గ్రామీణ పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా నాలుగో విడతలో భాగంగా ఏపిఎం జనార్థన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా రూ.5,17,98,000లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 2019 ఏప్రిల్ నెలలో ఉన్న అప్పులను నాలుగు విడతలుగా మొత్తం పొదుపు అప్పులు మాఫీ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వీటితో పాటు చేయూత,స్త్రీనిధి,జగనన్న తోడు బా ్యంకు లింకేజ్ మొదలగు లోన్ సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్రంలో మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్,నాయకులు చంద్రకాంత్‌రెడ్డి,వెలుగు కార్యాలయం సిసిలు శ్రీనిధి,మేనేజర్ సాదిక్,వివిధ గ్రామీణ పొదుపు,మహిళలు విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న గుండెల్లో .. వాలంటీర్లకు సముచిత స్థానం



**చాగలమర్రి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరుస్తున్న వాలంటీర్లు జగనన్న గుండెల్లో ప్రత్యేక సంపాదించుకున్నారని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపిడివో సూర్య నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్లు,సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వాలంటీర్లకు గౌరవం ఇస్తు వారి సేవలు అమోఘమని ముఖ ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారని అలాంటి వాలంటీర్లు జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే వాలంటీర్ల వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఇంటింటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించి వారి మనస్సు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మల్లేలా చూడాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలన్నా,రేషన్‌కార్డులు అందాలన్నా,పెన్షన్లు అందాలన్నా జన్మభూమి కమిటీల సిఫార్సు మేరకు ఆ పార్టీకి చెందిన సానుభూతిపరులకు మాత్రమే అందేవన్నారు. కాని వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. మేము రకరకాల పథకాలు ఇస్తామని మాయమాటలు చెప్పుకుంటూ టీడీపీ నాయకులు గ్రామాలు పట్టుకుని తిరుగుతున్నారని వారు అధికారంలో ఉన్నప్పుడు ఈ పథకాలు గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు తాలుకాలో 90శాతంకు పైగా అభివృద్ధి చేసిన ఘనత గంగుల కుటుంబానిదేన్నారు. తాము ఎక్కడ అవినీతి చేశామో టీవీల ముందర ప్రగాల్బాలు పలుకుతున్న నాయకులు నిరూపించాలని సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు ఎవరు మోసపోవద్దని అభివృద్ధి చేసే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబు లాల్,ఎంపిపి వీరభద్రుడు,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ,జెడ్పీటీసీ లక్ష్మిదేవి,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిటిసి పత్తి నారాయణ,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవిందయ్య, ప్రతాప్‌రెడ్డి,బంగారు షరీఫ్,మౌలీబాషా, ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి,నరసింహులు, వెంకటరమణ,ఫయాజ్,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్,సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి,శేషు రమేష్,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,రామ గురివిరెడ్డి,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,పంచాయతీ సచివాలయ కార్యదర్శులు,వాలంటీర్లు,పలు గ్రామాల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఆపదలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్..

:-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను బాదితుడికి అందించిన ఎంఎల్ఏ..



**మూగలదొడ్డి(కోసిగి), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఆపదలో అక్కున చేర్చుకుని వారికి ధైర్యం ఇచ్చే ఆపన్న హస్తం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అని మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.. కోసిగి మండల పరిధిలోని మూగలదొడ్డి గ్రామానికి చెందిన కురువ బంగి సిద్దప్ప, నర్మదలకు దంపతుల మతిస్థిమితం లేని కుమారుడు అద్విక్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన రూ.లక్ష చెక్‌ను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి గురువారం బాదితుడి కుటుంబానికి అందించాడు.. మూగలదొడ్డి గ్రామానికి చెందిన సిద్దప్ప, నర్మదలకు పుట్టుకతోనే మతిస్థిమితం లేని కుమారుడు జన్మించాడు. దీంతో వీరు బాధపడుతుండేవారు..ఈ విషయం గ్రామ నాయకులు మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి సహాయం అందించేలా చూడాలని కోరారు.. దీంతో ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి స్పందించి ఈ బాదిత కుటుంబ సమాచారాన్ని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి తెలియజేసి సాయం చేయాలని కోరాడు..విషయాన్ని తెలుసుకున్న ఎంఎల్ఏ స్వయంగా సిఎంవో చర్చించి అందుకు తగిన నిధులను మంజూరు చేసేలా కృషి చేయడం జరిగింది..ఇందులో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద బాదిత కుటుంబానికి రూ.లక్ష నిధులు మంజూరు కావడంతో ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి సమక్షంతో గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, యువనాయకులు ధరణీధర్‌రెడ్డిల చేతుల మీదుగా ఈ చెక్కును అందుకున్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ కురువ సోమేష్, అంజినేయ, హుసేన్, ఈరన్న, అగసనూరు ఎంపీటీసీ ప్రహ్లాద ఎంకే నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో విసుగెత్తిపోయిన ప్రజలు



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** అటు కేంద్రం,ఇటు రాష్ట్రంలో ప్రభుత్వాలు కొనసాగిస్తున్న పరిపాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్యమిస్తున్న రైతులకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు వైసిపి పరిపాలన శాపంగా మారిందన్నారు. ఇటీవల విడుదల చేసిన డిఎస్‌సి నోటిఫికేషన్‌లో అవకతవకలు ఉన్నాయన్నారు. సెకండ్ గ్రేడ్ టీచర్లకు బిఈడి విద్యార్హత లేదని జీఓ మొదటగా విడుదల చేసి అనంతరం అర్హత ఉందని రెండు జీఓలు విడుదల చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఏమాత్రం అవగాహన ఉందో రాష్ట్ర ప్రజలకు తేటతెల్లమైపోయిందని అన్నారు. కనీసం మంత్రికి డిఎస్‌సి అంటే ఏంటో తెలుసా లేదా..అనే అనుమానం ఉందని అసహనం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ విజయవాడలో సెక్రటరియేట్ ముందు దగా డిఎస్‌సి వద్దు..మెగా డిఎస్‌సి కావాలని.. శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేసి నిరసనకారులని అరెస్టు చేసి తీసుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజల కోసం పనిచేసే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,గుంటూరు మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజులను దౌర్జన్యంగా అరెస్టు చేయడం తప్పుబట్టారు. వచ్చేఎన్నికల్లో నిరుద్యోగులు,యువకులు, ఉద్యోగులు,రైతులు సరైన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారుతిరావు,జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్,సీనియర్ నాయకులు సాయినాథ్,ఐఎన్‌టియుసి జయరాం,రామన్న యాదవ్,హనుమంతు,నిసార్, మద్దిలేటి,విజయరాజు,అహ్మద్ తదితరులున్నారు.